విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 12 అక్టోబర్ 2025

# రబీ సీజన్‌లోనూ రైతన్నలకు కష్టాలే

అనంతపురం, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా కార్యాలయంలో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రెస్‌మీట్

రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. వారి కష్టాలు వర్ణణాతీతం.

రైతుల కష్టాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా చీమకుట్టినట్లు కూడా లేదు.

విత్తన సరఫరా నుంచి ఎరువులు అందుబాటులోకి తేవడం వరకు పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందుతోంది.

ఈ ప్రభుత్వంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. చివరకు రైతులు తాము పండించిన పంటలను రోడ్డుపాలు చేస్తున్న పరిస్థితి ఉంది.

కూటమి ప్రభుత్వం వ్యాపారులకు కొమ్ముకాస్తోంది.

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రెండు ఖరీఫ్ సీజన్లు, ఒక రబీ సీజన్ ముగిసింది. ఇప్పుడు మళ్లీ రబీ సీజన్ మొదలైంది.

గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారు.

ఈ ఏడాది ఖరీఫ్‌లో అధిక వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేయడంతో రైతుల్లో ఆశలు గురించి సేద్యానికి సిద్ధమయ్యారు.

అనంతపురం జిల్లాలో సాధారణ పంటల సాగు విస్తీర్ణం 8.50 లక్షల ఎకరాలు.

ఈ ఏడాది జూన్, జూలైలో వర్షాలు కురవలేదు. ఆగస్టులో ఆలస్యంగా వర్షాలు కురిస్తే భూమి బీడు పెట్టలేక జొన్న, సజ్జ, కొర్రలు వంటివి సాగు చేశారు.

ఈ ఏడాది జూన్‌లో సాగు చేసి వేరుశనగ, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

అనంతపురం జిల్లాలో ప్రధాన పంట వేరుశనగ. సాధారణంగా 4.50 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు అవ్వాలి. కానీ ఖరీఫ్‌లో 2.25 లక్షల ఎకరాల్లో 50 శాతం మాత్రమే వే-రుశనగ సాగు చేశారు. దీన్ని బట్ట ఎలాంటి పరిస్థితులు జిల్లాలో నెలకొన్నాయో అర్థ-మవుతోంది.

ఖరీఫ్ సీజన్‌లో 120 రోజులుంటే కేవలం 28 రెయినీడేస్ మాత్రమే నమోదయ్యాయి. గతంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదు. ఆ 28 రోజుల్లోనూ ఆగస్టులోనే 18 రోజులు



రెయినీడేస్ ఉన్నాయి. జూన్, జూలై, సెప్టెంబర్ నెలల్లో తక్కువ వర్షపాతం నమోదైంది.

మరోసారి అనంతపురం జిల్లాలో రైతులు కరువు బారిన పడుతున్నారని అర్థమవుతోంది.

ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగకు ఇప్పుడు తెగుళ్లు రావడంతో దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. కేవలం వేరుశనగ సాగు కోసమే జిల్లాలో రైతులు రూ.450 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఈ రోజు దిగుబడి రాలేని పరిస్థితి ఉంది.

ఖరీఫ్ సీజన్ ముగిసినా జిల్లాలో ఈ%-%క్రాప్ బుకింగ్ 50 శాతం కాలేదు. ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ పరిస్థితి ఏంటి?

ఇప్పటికే 2023%-%2024 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. వాతావరణ బీమా అందించలేదు. 2024-2024 ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ చెల్లించలేదు.

కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోంది.

ప్రస్తుతం రబీ సీజన్‌లో వర్షాలు కురుస్తున్నాయి. పంటలు సాగు చేయడానికి రైతులు సన్నద్ధం అవుతున్నారు.

రబీ సీజన్‌లో సాధారణ సాగు 3 లక్షల ఎకరాలు. ఎక్కువగా పప్పుశనగ సాగు చేస్తారు. లక్ష ఎకరాల నుంచి లక్షా 70 వేల ఎకరాల వరకు పప్పుశనగ వేస్తారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పప్పుశనగను 40 శాతం సబ్సిడీతో అందించేవాళ్లు, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక 25 శాతానికే పరిమితం చేశారు.

అనంతపురం జిల్లాలో గత ఏడాది 27 వేల క్వింటాళ్లకు పైగా విత్తన పప్పుశనగ కేటాయించారు. కానీ ఈ ఏడాది 14 వేల క్వింటాళ్లకు కుదించడం వల్ల రైతాంగానికి ఇబ్బందులు తలెత్తుతాయి.

మార్కెట్‌లో పప్పుశనగ జేజే రకం విత్తనం ధర రూ.7800 ఉంది. రబీ సీజన్ వచ్చిందే తడువు బహిరంగ మార్కెట్‌లో ధరలు పెంచేస్తున్నారు.

రబీలో కనీసం విత్తనాన్ని కూడా సేకరించిన పరిస్థితి లేదు. సబ్సిడీ విత్తనం ఇవ్వలేదు. కేవలం ప్రకటన చేస్తున్నారు.

సబ్సిడీ విత్తనాల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది.

జిల్లాలో ప్రజాప్రతినిధులకు ఏమీ పట్టడం లేదు. సంపాదనలో మునిగిపోయారు. లిక్కర్ షాపులు, కాంట్రాక్టులు చేసుకోవడానికే పరిమితం అవుతున్నారు. రైతుల పరిస్థితి గురించి ఆలోచించే పరిస్థితి లేదు.

ప్రభుత్వం రెండు, మూడు రోజుల్లో 40 నుంచి 50 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాన్ని రైతుకు ఎంత అవసరం ఉంటే అంత పంపిణీ చేయాలి.

గత ఏడాదికి సంబంధించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందజేసి ఆదుకోవాలి

అన్నదాత సుఖీభవ ఈ ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.7 వేలు మాత్రమే ఇచ్చారు. రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పెట్టుబడి సాయం అందజేయాలి.

ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించి వైద్య సేవలు సజావుగా సాగేలా చూడాలి.

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే పేద వర్గాలకు నష్టం జరుగుతుంది.

ఆరోగ్యశ్రీ కంటే డాక్టర్ వైఎస్ఆర్ పేరు గుర్తుకు వస్తుందన్న భయంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి ఉంది. ఇది మంచిది కాదు.

ఎంతో మంది పేదలకు ఉపయోగపడే పథకం ఆరోగ్యశ్రీ. తక్షణం బకాయిలు చెల్లించాలి.

## పీఏబీఆర్ డ్యామ్,ని పరిశీలించిన జిల్లా సిపిఐ బృందం

కూడేరు, అక్టోబర్ 11 (అనంతప్రభ)

కూడేరు మండల పరిధిలోని పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌హో (పిఎబిఆర్)ను శనివారంజిల్లాసిపిఐనాయకులుబృందం పరిశీలించింది. ఈ బృందంలోహో అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా సహాయకార్యదర్శులు చిరుతలమల్లికార్జున,రాజారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కేశవరెడ్డిహో ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నారాయణస్వామిమాట్లాడుతూడ్యాంకు మరమ్మత్తులు చేపట్టకుండా,పూర్తిస్థాయి నీటి సామర్థ్యంతో నింపకుండాహోప్రభుత్వము,అధికారులు నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని దీనివల్లదిగువఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పిఎబిఆర్,కుడికాలువ ద్వారా 49 చెరువులకు నీటిని అందించాల్సిఉన్నప్పటికీహోడ్యాంకి మరమ్మత్తులు చెయ్యాలన్న పేరుతోహోపూర్తిస్థాయి నీటిని నింపకుండ కాలయాపన చేస్తున్నారని దీనివల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతొందన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పీఏబీఆర్ డ్యాం జిల్లాలోని రైతులను ఆదుకుంటుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పీఏబీఆర్ డ్యాం దిష్టిబొమ్మగా మిగిలిపోతుందని ఆరోపించారు. ఈడ్యాం ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్రఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గం పరిధిలోనే ఉన్నదని. ఈప్రాజెక్టుపై మంత్రికి ఎంతో అనుభవం కూడాఉందనిఆయన ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తిస్థాయి నీటిని నింపి కుడికాలువ ద్వారా రైతులకు సాగునీటిని అందించి చెరువులు అన్నింటిని కూడా నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు. రబీ సీజన్ ప్రారంభం అయినప్పటికీ కూడాహోరైతులకు ఇప్పటివరకు సబ్సిడీ పప్పు సెనగ విత్తనాలను అందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. అదే విధంగా పేదలకు వరంగా ఉన్న ఆరోగ్యశ్రీని ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదని కారణంగా ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం వారు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశారని, ప్రభుత్వం తక్షణమే బకాయి పడ్డ 2,700కోట్లరూపాయలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ పీఏ బీఆర్ డ్యామ్ లో ప్రస్తుతం ఐదు టీఎంసీలు నీరు నిల్వ ఉన్నప్పటికీ విద్యుత్ వినియోగానికి 520 క్యూసెక్కుల నీటిని వాడుకొని దిగువకు



విడుదల చేస్తున్నారన్నారు. 11టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన పీఏబీఆర్ డ్యామ్ కు ఏరోజు కూడా పూర్తిస్థాయి నీటినినింపలేదని ఆరోపించారు. డ్యాంకు ఉన్న లీకేజీలను మరమ్మత్తులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డ్యాము పైహోపర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యాన్ని నింపుకునేందుకు భూ సేకరణ కూడాజరగలేదన్నారు. కుడి కాలువ మె-ుత్తం శిథిలావస్థకు చేరుకున్నదని కాలువకు మరమ్మత్తులు చేయకుండా గాలికివదిలే-సారని ఆరోపించారు. డ్యాంకుడి కాలువ ద్వారా5 టీఎంసీల నీటిని జిల్లాలోని ఉరవకొండ,రాప్తాడు, సింగనమల,ధర్మవరం నియోజకవర్గం లోని 49 చెరువులకు నీటిని ఇవ్వాలనిహో జీవోలు ఉన్నప్పటికీ కూడా అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనాప్రభుత్వంస్పందించి రైతులకున్యాయంచేయాలన్నారు. చెరువులుకుకుడి కాలువకు 5 టీఎంసీలు నీటిని విడుదల చేయకపోతేహోసిపిఐ పార్టీ రైతుల పక్షానపోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె, మల్లికార్జున, కూడేరు మండల కార్యదర్శి నాగేంద్ర పార్టీ నాయకులు సంగప్ప, రైతు సంఘం నాయకులు రమణ, వెంకటేశ్వర్లు, అరవకూరు మల్లా రాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ జిల్లా కార్యాలయంలో కీలక సమావేశం

అనంతపురం, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా కార్యాలయంలో కీలక సమావేశం

హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్తలు శైలజనాథ్ , తలారి రంగయ్య , విశ్వేశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు (అనంతపురం పార్లమెంట్) ఎల్ఎం మోహన్ రెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, రమేష్ రెడ్డి , బోయ తిప్పేస్వామి , మహేంద్ర నాథ్ రెడ్డి

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంపై సమాలోచనలు

గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలకు సూచనలు చేసిన నరేష్ కుమార్ రెడ్డి

ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలలో అందరిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయం

నవంబర్ 12వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టేలా కార్యాచరణ



గ్రామస్థాయి నుంచి పార్టీ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని సూచించిన నరేష్ కుమార్ రెడ్డి

"ప్రజా ఉద్యమం"లో సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాల నిర్వహణపై చర్చించిన నాయకులు

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాలు వ్యవహరించేలా చూడాలని సూచన

అందరూ సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

కూటమి ప్రభుత్వంపై ఏడాదిన్నరలోనే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను గ్రామస్థాయి నుంచి ప్రజలకు వివరించాలని నిర్ణయం

## మిడ్ పెన్నార్ ప్రాజెక్టు అభివృద్ధికి ₹5.20 కోట్లు మంజూరు
## రైతు సంక్షేమ దిశగా మరో చారిత్రాత్మక అడుగు : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి పట్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చూపుతున్న దృష్టి విశేషమైనది. అదే దిశగా మిడ్ పెన్నార్ ప్రాజెక్టు అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 5.20 కోట్లు మంజూరు చేయడం పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ నిధులతో మిడ్ పెన్నార్ ప్రాజెక్టులో రబ్బర్ సీల్స్ మార్పిడి, కొత్త వాక్‌వే బ్రిడ్జ్ నిర్మాణం, రేడియల్ క్రస్ట్ గేట్లకు సాండ్ బ్లాస్టింగ్ మరియు పెయింటింగ్ పనులు చేపట్టబడనున్నాయి. ఈ చర్యల ద్వారా ప్రా-జెక్టు యొక్క భద్రత, నిల్వ సామర్థ్యం, దీర్ఘకాలిక స్థిరత్వం మరింత బలపడుతుంది.

గత ఇరువై సంవత్సరాలుగా పరిష్కారం కాని మూడు %వీ% సౌత్ కెనాల్ స్లూయిస్ గేట్ల భర్తీ ఇప్పుడు సాధ్యమవుతోంది. దెబ్బతిన్న గేట్ల స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 1 టీఎంసీ నీటి వృథా నివారించవచ్చు. గతంలో 8000 ఎకరాలకు అవసరమయ్యే సాగునీరు వృథాగా లీకేజ్ ద్వారా వెళ్ళేది దీనిని ఇప్పుడు నివారించి సాగునీరు అందించవచ్చును. దీని వలన రైతులకు సాగు నీరు నిరంతరంగా లభించడంతో పాటు ప్రజలకు త్రాగునీటి వనరులు





మెరుగుపడతాయి.

నీటి నిల్వ సామర్థ్యం పెరగడం ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. ఈ మంజూరు అనంతపురం జిల్లా అభివృద్ధి పథంలో మరో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుంది.

ఈ నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఈ మంజూరులో ముఖ్యంగా సహకరించిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్. సింగనమల ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

## గుంతకల్లు కేజీబీవీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవంఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నపం

- కేజీబీవీ లోనే విద్యార్థినిలకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన
- బాలికల భద్రతకు సమాజమంతా సమిష్టిగా కృషి చేయాలి

గుంతకల్లు, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

గుంతకల్లులో సిడిపిఓ ఆధ్వర్యంలో రెడ్స్ ఎన్జీవో జిల్లా కౌన్సిలర్ అనిత అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్లు మరియు మహిళా పోలీసులు కేజీబీవీ టీచర్లు, అంగన్వాడి టీచర్లు గుంతకల్లు కేజీబీవీ స్కూల్ నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున బాలికల హక్కులు, బాల్యవివాహం, మరియు బాలల రక్షణ హక్కులపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తూ ర్యాలీని నిర్వహించారు. బాలికలు చదువులో, క్రీడల్లో మరియు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, సమాజంలో బాలికల భద్రతకు అందరూ కృషి చేయాలని అలాగే బాలికలు చిన్న వయసులో చదువుపై దృష్టి సాధించాలని చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం ద్వారా మానసిక శారీరక, ఆర్థిక ఇబ్బందులు ఇబ్బందులు తలెత్తుతాయని భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకని బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలతో కలసి





అంతర్జాతీయ బాలికల దినోత్సవం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించిన బాల్య వివాహాల నియంత్రణ, వారి హక్కులు గూర్చి ప్రతిజ్ఞ ను నిర్వహించడం జరిగింది.

జిల్లా రెడ్స్ ఎన్జీవో కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అవరోధించడానికి అవసరమని బాల్య వివాహాలు అరికట్టేందుకు సమాజంలో అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మస్తాన్ వలి, రెడ్స్ ఎన్జీవో కౌన్సిలర్ అనిత, రజియా పాఠశాల ఇన్చార్జిలు ఏఎన్ఎంలు కేజీబీవీ టీచర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ధర్మతేజ



అనంతపురం, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతూ అనారోగ్యంతో మృతి చెందిన కోడిపల్లి గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన చందన కుటుంబాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరామర్శించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు.. ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ధర్మతేజ గారు..

## పాము కాటుకుబారినపడిన యువకుడుని కాపాడిన వంశీ హాస్పిటల్. డాక్టర్.విజయపాల్ రెడ్డి



అనంతపురం, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

అనంతపురం వంశీ హాస్పిటల్ నందు కంబాలపల్లి గ్రామం, సెట్టూరు మండలానికి,చెందిన అనంతపురం జిల్లాకి చెందిన ముప్పై సంవత్సరాల యువకుడికి అరుదైన చికిత్సచేసి పురుషుడికి కుడి కాలు పాదం పైన అతి విషపూరితమైన రక్త పింజరి (రస్సెల్స్ విపర్) పాము కాటుకు గురి అయ్యారు. రక్తం గడ్డ గడ్డ కట్టినందునబీ ప్లేట్లెట్ కణాలు పడిపోవడంబీ కుడి కాలు వాపు, ఇన్ఫెక్షన్, జోములు పట్టడంబీ చూపుబీమసకబారడం జ్వరంబీ తల భారంబీ వాంతులుబీ విరోచనాలు, కామెర్లుబీ కిడ్నీలో , ఊపిరితిత్తులులో , మూత్రంలో ఇన్ఫెక్షన్. చాలా క్రిటికల్ కండీషన్ లోఉన్న పేసెంట్ కు అత్యంత ప్రధమ చికిత్స చేసి హాస్పిటల్ ఐసీయూ లో అడ్మిట్ అయ్యారు. ఆక్సిజన్ అందించి సరైన సమయంలో అత్యుత్తమమైన, నాణ్యమైన వైద్యం అందించడంతో రోగి క్రిటికల్ కండీషన్ నుంచి బయటపడి డిశ్చార్జ్ అవ్వడం జరిగింది.మరియు ఆ యువకుడికి కొన్ని గంటలకు వ్యవదిలో ప్రాణాలు కాపాడిన డాక్టర్.విజయపాల్ రెడ్డి గారికి మరియు హాస్పిటల్ సిబ్బంది కియువకుడితమ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ కు సన్మానం




ఉరవకొండ, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

మెగా డీఎస్సీ లో టీచర్ పోస్ట్ సంపాదించిన, లత్తవరం గ్రామం సందీప్ , ఉరవకొండ పట్టణంలోని చర్చ్ నందు గ్రామ మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ని పాస్టర్ ప్రసాద్,లత్తవరం

పాస్టర్ ప్రసాద్,బళ్లారి. దేవదానం బాబు, గుంతకల్ రబ్బుని, పాస్టర్ రవి బాబు, కళ్యాణదుర్గం. మీనుగ భాస్కర్, సాకే భాస్కర్, సాకే డేవిడ్, షాహిన్ , భాస్కర్ కళ్యాణదుర్గం, జగదీష్ ఉరవకొండ,

చంద్రశేఖర్ సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన మెగా డిఎస్పి లో టీచర్ ఉద్యోగం సంపాదించుకున్న సందీప్ ను పలువురు కొనియాడారు

## సోమవారం అర్చక సమస్య ల పై సమావేశం



కళ్యాణదుర్గం, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

14/10/25సోమవారం రోజునఅనంతపురం జిల్లాలో ని 1వ రోడ్డు లో గల శివాలయం నందు నిర్వహించుటకు సంతోసిస్తున్నాము

అందుంకు ముఖ్య అతితులు గౌరవ కమిషనర్ మరి కోటిపాటి శ్రీనివాసులు ఆర్చక పెద్దలు రాబోవుచున్నారు అందుకుగాను జిల్లాలో ని ఆర్చక దేవుప్ల్ అందరూ ఆహ్వానీతులే

జిల్లాలో ఇంతవరకు ఎన్ని కమిటీలు మారిన మన ఆర్చక సమస్య ల పై తుతూ మంత్రాంగ జరిగే సన్నివేశాలు చూసి అలసిపోయాం అన్నది వాస్తవం వాటాన్నింటిని గమనిస్తున్న పెద్దలు ఈరోజు గొప్పగా ఆలోచించి పటిష్టమైన నిర్ణయం తీసుకోని పదునైన చురుకైన అర్చకులకు ఏదైన సహాయం సహకారం అందించాలనే పట్టు ఉన్న అర్చకులు స్వయంగా ముందుకురావటం తో వారు నిర్ణయం తీసుకొన్నట్లు చామసారం

అందుకే పెద్దలు నిర్ణహించారు అందుకే జిల్లా నలమూలల ఉన్నటువంటి ప్రతి అర్చకుడు ఆజరై వారి సాదక బాధకలు తెలియజేస్తే జీతాలు కానీ లోన్స్ కానీ పెన్షన్ కానీ ఏదైన జిల్లా కమిటీ దృష్టికి తెచ్చి పరిష్కరానికి తోడ్పాటు అందిస్తారని ఆలాగే ప్రతి నియోజకవర్గం లోను కమిటీలు ప్రతి మండలంలో మండలంకమిటీలు ఏర్పటుకు సహకరించి మన సమస్యలు తెలుసుకొనుటకు సులభతరం చేసి ఎప్పటికప్పుడు పరిష్కరించు కోని మీరూ సంతోషం గా ఉంటూదేవుల్లాను ప్రసన్నం చేసి ప్రజలదరు ఆయురారోగ్యాలతో భోగభాగ్యలతో ఉండాలని ఆశీర్వదిస్తారని మనసభను దిగ్విజయం చేస్తారని ఇట్లు అర్చకులు

## 15వ వారం పూర్తి చేసుకున్న అన్నదాన కార్యక్రమం



శింగనమల, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 15శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన సింగనమల మాసుల బాలప్ప కుటుంబ సభ్యులు

ఈ సందర్భంగా జే రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ స్వామి వారి భక్తులు శింగనమల గ్రామవాసి మాసుల వంశీకులు మాసుల బాలన్న , కుటుంబ సభ్యులు వారి కుమారులు మాసుల నారాయణస్వామి, మాసుల జయరాముడు, మాసుల సుబ్బన్న, వారి కొడుకులు మనమల్లు, మాసుల ఇంటి దేవుడైన వంటి సందర్భంగా శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తిశ్రద్ధలతో మాసుల కుటుంబం సభ్యులు సమేతంగా స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి సన్నిధిలో మాసుల మునిరత్నం శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు అలాగే మాసుల మధు భాస్కర్ శాలువా కప్పి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు, మాసుల కమలాకర్, శాలువా కప్పి, సత్కరించారు, అలాగే మాసుల గంగాధర్ శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ రామ్ చరణ్ యాదవ్ మాసుల కుటుంబ సభ్యులందరికీ శాలువా కప్పి సన్మానించారు స్వామివారి చిత్రపటం అందజేశారు

కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు మాసూలు బాలప్ప వారి కుటుంబ సభ్యులు స్వామివారి కి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రామ్ చరణ్ యాదవ్ స్వామివారి చిత్రపటాలని అందజేశారు మాసుల కుటుంబ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న స్వామివారి భక్తుల అందరికీవా రందరికీ

స్వామి వారి జ్ఞాపకార్థం 15వ శనివారం అన్నదాన కార్యక్రమానికి సహకరించినందుకు మాసుల బాలప్ప కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు

శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నవారు

సింగనమల శివపురం సలకం చెరువు బండమీద పల్లి పెద్దమట్ల ఉంది రెడ్డిపల్లి రోటరీ పురం చిన్న జలాలపురం అనంతపురం నాయనవారిపల్లి చిన్నమట్ల ఉంది భక్తాదులు ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు

## అనంత లో ఎస్పీ కార్యాలయం వద్ద జరుగు వైసిపి ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున కదలిరండి



కూడేరు, అక్టోబర్ 11 (అనంతప్రభ)

సోమవారం జరిగే ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరిన విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ నెల 13వ తేదీ అనగా సోమవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులను , మరియు కార్యకర్తలపై కూడేరు సీఐ రాజు వికృత చేష్టలకు నిరసనగా తీరును నిరసిస్తూ అనంతపురం జిల్లా మున్సిపల్ కార్యాలయం నుండి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎస్పీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వెంటనే కోడేరు సీఐ రాజు గారిని సస్పెండ్ చేయమని ఎస్పీ గారికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వైయస్సార్ విద్యార్థి యువజన విభాగం, మరియు ఇతర అనుబంధ విభాగాలు నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని మన ఆత్మ గౌరవానికి భంగం కలిగించి చట్టాన్ని అతిక్రమించే ఎంతటి అధికారి పై అయినా ప్రజాస్వామ్యం బద్ధంగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ అవగాహన ప్రోగ్రామ్



డి.హీరేహాల్, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు, గ్రామ పెద్దలు స్టాఫ్, ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గం డి. హిరేహాల్ మండల పరిధిలోని జాజరకల్ గ్రామంలో ఔట్రిచ్ వర్కర్ లక్ష్మి హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి.

ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ.ఆర్. టి మందులు, ఏ పి సాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఔట్రీచ్ వర్కర్ లక్ష్మి , మరియు పీర్ ఎడ్యుకేటర్స్,గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ అవగాహన ప్రోగ్రామ్



బెలుగుప్ప, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు, గ్రామ పెద్దలు స్టాఫ్, ఆధ్వర్యంలో బెలుగుప్ప మండల పరిధిలోని శ్రీరంగపురం గ్రామంలో ఔట్రిచ్ వర్కర్ సుధ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి.

ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ.ఆర్. టి మందులు, ఏ పి సాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఔట్రీచ్ వర్కర్ సుధా,పరమేశ్వర మరియు పీర్ ఎడ్యుకేటర్స్,గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ అవగాహన ప్రోగ్రామ్




గుమ్మఘట్ట, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు, గ్రామ పెద్దలు స్టాఫ్, ఆధ్వర్యంలో గుమ్మఘట్ట మండల పరిధిలోని తాళ్లకెర గ్రామంలో ఔట్రీచ్ వర్కర్స్ మంగళమ్మ, భారతి కలసి హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి.

ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ.ఆర్. టి మందులు, ఏ పి సాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఔట్రీచ్ వర్కర్స్ మంగళమ్మ , భారతమ్మ, మరియు పీర్ ఎడ్యుకేటర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కొండపల్లిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




కనగానపల్లి, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

కనగానపల్లి మండలం కొండపల్లిలో నూతనంగా వెలిసిన శ్రీరామ స్వామి ఆలయంలో శనివారం రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ సీతా సమేత రామస్వామి, లక్ష్మణ్, ఆంజనేయ స్వామి సహిత, శ్రీ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నవగ్రహ శిలా ధ్వజ శిఖర కలశం, నాగుల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామస్థులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు, శ్రామికులు,తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోండి.




కూడేరు, అక్టోబర్ 11 (అనంతప్రభ)

కూడేరు మండల పరిధిలోని, కూడేరు, అరవకూరు కమ్మూరు, ముద్దులాపురం గ్రామ పంచాయతీలలో కూలీలకు ఈ-కేవైసీ ప్రక్రియను డ్వామా పిడి సలీం భాష శనివారంక్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగినది, అదేవిధంగా మండలంలోని జాబ్ కార్డులో ఉన్న ప్రతి కూలి లేదా శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య,ఈసీ రాజేష్ కుమార్, టి ఏ మంజునాథ్ సంబందిత గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పనులకు వెళ్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 20000/- ఆర్థిక సహాయం అందజేసిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



శింగనమల, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

తరిమెల గ్రామానికి చెందిన మలిశెట్టి నాగలక్ష్మి నిన్నటి రోజున ప్రమాదానికి గురై మృతి చెందిన నాగలక్ష్మి కుటుంబానికి 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం అందించి పార్తివదేహానికి నివాళులర్పించి అలాగే ప్రమాదంలో గాయపడిన రంగస్వామికి మెరుగైన వైద్యం కోసం రంగస్వామి భార్య నాగేంద్రమ్మకు 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు కూలి పని చేసుకుని కుటుంబానికి జీవనాధారమైన మలిశెట్టి నాగలక్ష్మి మృతి నా మనసును కలిసి వేసింది.. చనిపోతానని తెలిసి కూడా ఆమె కుమారుడు బతికుండాలని జాగ్రత్త అని అరచిన వేదన ప్రతి ఒక్కరిని ముద్దులను చేసిన సంఘటన మరువలేనిది. ఆ కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని తెలియజేస్తున్నాను

ఈ కార్యక్రమంలో బీసీ సెల్ సింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి, దండు సతీష్, తరిమెల గ్రామ ఉపసర్పంచ్ పుల్లయ్య, రంగస్వామి రామదాసు,యోగ ,గంపయ్య, తదితరులు పాల్గొన్నారు

## కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం



పుట్టపర్తి, అక్టోబర్ 11 (అనంత ప్రభ)

సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఎస్పీ గారు ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్పీ గారితో పాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి , కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

AP 4PG 12 10 2025 SUNDAY qxp_Layout 1 12-10-2025 05:54 AM Page 3










# వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.

వట్టివేరులో క్యాసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

చర్మాన్ని మెరిపిస్తుంది..

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివే-రులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

జిడ్డు చర్మం ఉంటే..

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంథుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్లు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

మొటిమలకు చెక్..

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

# పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.



జీర్ణక్రియ..

పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

ఏయే విటమిన్స్..

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.



గుండెకి చాలా మంచిది..

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సా-థాయిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

చర్మం, జుట్టుకి మంచిది..

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

ఇమ్యూనిటీ..

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

# వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రీఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.

బెస్ట్ సమ్మర్ డ్రింక్..

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..

రక్తహీనత దూరం అవుతుంది..

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.

జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

పండిన మారేడు – ఒకటి, బెల్లం – రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి – పావు టీస్పూను, జాజికాయ పొడి – పావు టీస్పూను, చల్లటి నీళ్లు –జ్యూస్‌కు సరిపడా.
ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.

# ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..



లివర్ ఫెయిల్ అయితే, మన బాడీలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్షీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి. ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి. శ్వాస తీసుకుంటూ వదలండి.

నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.

AP 4PG 12 10 2025 SUNDAY qxp_Layout 1 12-10-2025 05:54 AM Page 4



## రాయదుర్గం బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు వినతి
### - సామాజిక కార్యకర్త బి ఎం నాదల్



రాయదుర్గం, అక్టోబర్ 10(అనంత ప్రభ)
రాయదుర్గం పట్టణంలోని స్థానిక సామూహిక వైద్యశాలకు, టెక్స్టైల్స్, జీఎస్టీ అవగాహన సదస్సు కు అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ గారు సుడిగాలి పర్యటన నిర్వహించారు. రాయదుర్గం సామూహిక వైద్యశాలకు విచ్చేసిన కలెక్టర్ ఆనంద్ గారిని పుష్పగుచ్ఛం తో సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ స్వాగతం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బళ్లారి రోడ్డు లో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని. అత్యవసరముగా మా రాయదుర్గం నియోజకవర్గం నకు అనంతపురం హైవే నుండి బళ్లారి పోవు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ నిర్మాణం వల్ల పెద్ద పెద్ద వాహనాలు పట్టణంలో ప్రవేశించకుండా కొంతమేరకు ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చు అని నాదల్ తెలిపారు. కలెక్టర్ ఆనంద్ గారు త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు.






## - ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో ప్రాధాన్యత ఇవ్వండి

రాయదుర్గం, అక్టోబర్ 10(అనంత ప్రభ)
ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. 2025 మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై శుక్రవారం రాయదుర్గంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా కేంద్రానికి అత్యంత దూరంగా, వెనుకబడిన ప్రాంతంగా ఉందని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం 315 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలియచేశారు. బొమ్మనహాళ్ 5 1 , డి.హిరేహాళ్ - 79, గుమ్మగట్ట - 70, కనేకల్ - 26, రాయదుర్గం మున్సిపల్ పరిధిలో 7, గ్రామీణ ప్రాంతాల్లో మరో 82 ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1081 ఖాళీలు ఉండగా, అందులో దాదాపు మూడో వంతు 315 ఖాళీలు రాయదుర్గం నియోజకవర్గంలోనే ఉన్నాయని వెల్లడించారు. ఇటీవల జరిగిన పదోన్నతులు మరియు బదిలీల కారణంగా ఈ ఖాళీలు ఏర్పడ్డాయనీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశం ఎక్కువగా ఉన్నప్పటికీ తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత వల్ల ఈ ప్రాంత విద్యా పురోగతికి పెద్ద ముప్పుగా మారిందిని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల సంఖ్య, విద్యా నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని తెలియజేశారు. కుటుంబ, ఆరోగ్య కారణాల వల్ల సీనియర్ ఉపాధ్యాయులు జిల్లా కేంద్రాలకు సమీప ప్రాంతాలలో ఉండడానికి ప్రాధాన్యం ఇస్తున్నారనీ వివరించారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని దూర ప్రాంతాల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఎక్కువ ఖాళీగా ఉన్నాయని, ప్రస్తుత ఖాళీలను పరిగణనలోకి తీసుకొని డీఎస్సీ-2025



నియామక ప్రక్రియలో గరిష్ట సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

- సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

- రాయదుర్గంలో కలెక్టర్ ఆనంద్.

"సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్" కార్యక్రమాలు మరింత వేగవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలో స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులతో కలసి శుక్రవారం ఆయన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో జీఎస్టీ ద్వారా తగ్గిన పరికరాల ధరలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామ స్థాయిలో కూడా ఈ కార్యక్రమం పై ప్రత్యేక కార్యాచరణతో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో రాయదుర్గం ప్రాంతంలో ఉన్న గార్మెంట్ ఇండస్ట్రీని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లినందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జిల్లాలో ఏ ప్రాంతానికి నీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి తర్వాత నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గుమ్మగట్ట మండలంలోని భైరవాణి తిప్ప ప్రాజెక్టును ఆయన సందర్శించారు. అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా నియమింపబడ్డ ఆనంద్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజక వర్గానికి రావడం చాలా ఆనందదాయకమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. రాయదుర్గం విచ్చేసిన ఆయనను స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కాలవ కలసి శాలువాతో సత్కరించారు. ఈ ప్రాంతానికి ఒక వరప్రదాయనిగా ఉన్న భైరవాదిప్ప ప్రాజెక్టును స్వయంగా చూడ్డం, నియోజకవర్గంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు ఇస్తున్న గార్మెంట్స్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఏ అవకాశాలు ఉన్నాయన్న విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏ ఏ కార్యక్రమాలు చేయాలని దానిపై త్వరలో కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చించడం జరుగుతుందన్నారు.

రాయదుర్గం సర్వతో ముఖాభివృద్ధికి తప్పక కలెక్టర్ సహకారం ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాయదుర్గం నియోజకవర్గంలో భవిష్యత్తులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ లో మంజూరైన యూనిట్లను గ్రౌండ్ చేయించాలి



రాయదుర్గం, అక్టోబర్ 10(అనంత ప్రభ)
రాయదుర్గం టెక్స్ టైల్ పార్క్ లో మంజూరైన యూనిట్లను గ్రౌండ్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయదుర్గం పట్టణ శివారులోని టెక్స్ టైల్ పార్క్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ లో ఇంతకుముందు మంజూరైన యూనిట్లను త్వరితగతిన గ్రౌండ్ చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, హ్యాండ్లూమ్స్ ఏడి వరప్రసాద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, తహసీల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు రాయదుర్గం పట్టణంలోని సిహెచ్సిని, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ మౌలిక సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు పాల్గొన్నారు


## పౌష్టిక ఆహారంపై విస్తృత ప్రచారం మీవల్లే సాధ్యం.
### - అంగన్వాడీ సిబ్బంది సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా



రాయదుర్గం, అక్టోబర్ 10(అనంత ప్రభ)
ఆరోగ్యవంతమైన, బలమైన సమాజ నిర్మాణం పౌష్టికాహారంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్థానిక డ్వామా సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి గర్భం నుంచే పునాది జరగాలన్నారు. తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోగలిగితే తమ సంతానం కూడా బలంగా, దృఢంగా, ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. తక్కువ ఖర్చుతో లభించే కాయగూరలు, ఆకుకూరల ద్వారా కూడా పౌష్టికాహారం లభిస్తుందని గుర్తు చేశారు. వాటిలో అద్భుతమైన పోషక విలువలు, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఇతర ఖనజాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. శారీరక శ్రమతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనానికి బాటలు వేసిన వారు అవుతారన్నారు. అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ సొమ్ము వృధా చేసుకోవడం కంటే..! మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని ప్రతి ఇంటికి ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళల్లో అవగాహన ప్రచార సారథులుగా కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. చాలా సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రజలకు వివరించడం ద్వారా ప్రతి కుటుంబానికి సులువుగా సమాచారాన్ని చేరవేస్తున్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. వారి సమస్యలు తనకు తెలుసని, జీతభత్యాల పెంపు విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారి దృష్టికి తప్పక తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం గురించి ఆలోచిస్తారన్నారు. నిరంతరం శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, బావి తరాలకు మంచి జరగాలన్నది తన లక్ష్యమని పేర్కొన్నారు. రాయదుర్గం అంగనవాడి ప్రాజెక్టు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని చెబుతుంటే తనకు చానా సంతోషం వేస్తోందన్నారు. రాయదుర్గం ఎప్పుడు మొదటి స్థానంలోనే కొనసాగేలా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని అంగన్వాడీలకు ఎమ్మెల్యే కాలవ సూచించారు

## 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పొరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com